ఆంధ్రపత్రిక

సారస్వతానుబంధం

వికృతి సం॥ పుష్య శు॥ సప్తమి
1951 సం॥ జనవరి 14 ఆదివారము

ఆటపాటల అందచందాలతో, జిలుగు వెలుగుల జీవచైతన్యాలతో,
పోడిపంటల పసిడిసంక్రాంతి ఆగమనం

సంక్రాంతి మనకున్న పండుగలన్నిటిలోనూ, అతి ప్రధానమైన పండుగ; గ్రాంతిపంటలు చేతికందే రోజులుగనక దేశంలో ధనికుడూ బీదా అనే తేడాలేకుండా సర్వులూ పండుగ చేసుకోవటానికి మొగ్గుకొన్నవి పండుగ యిది ఒక్కటే; కూలి జాలిజనంతో సహా సమస్త ప్రజలూ, పశువులూ, కట్టెలూ, నూర్పిళ్లూ, కళ్ళాలూ వగైరా దూరుతూ పూర్తియై, ప్రతివాడి చేతిలోనూ డబ్బులు ఆడుతూవుంటాయి; పలేసీలు బీదజనంలో, పరిగెలూ బట్టాయేరి ఆడవాళ్లూ, పిలలూకూడా దూపాయో అర్థో పోసుకొనుని, చిన్ని చిన్ని కూలంకుల్లో జాచుకొని, పర్దాగా బొడ్డుమడగటుకు తిరుగుతూవుంటారు. పండుగ చూడ్డానికోజుల్లోనూ ఖర్చు చేసుకోవటానికి. కోతలుబట్టిన నాటినుంచీ ఈ పండుగ ఉబలాటం గ్రామీణ ప్రజానీకంలో విస్తృతంగా కనుపించుతుంది. అజాటినుంచీ ఈ పండుగ కోసం సన్నాహాలు చేస్తూవుంటారు.

వ్యాయానికీ, ధనుర్మాసం ప్రవేశించిన దగ్గిరనుంచీ, ఈ మొత్తం నెలరోజులూ పండుగ దినాలుగ్రిందకే పరిగణింపబడతాయి. ఈ ధనుర్మాసం వైష్ణవసంప్రదాయంలో చాలా ప్రధానమైన పండుగదినాలు అందుచేత, ఈ నెలపొడుగునా, గ్రామ గ్రామాలా, ఉత్సవాలు, భజనలు కోలాహలంగా జరుగుతై. ముఖ్యంగా మనగ్రామాల్లో గ్రామగ్రామాలా తిరిగి పెద్దలో తప్పకుండా వుండితీరుతై అందుచేత మాసంపొడుగునా భజనలూ వగైరా తప్పకుండాచేస్తారు. ఊరిలోవున్న భజనపాలీలవారూ, భజనసమాజాలవారూ బంతిపూల దండలు పెళ్ళల్లోలేసుకుని తెల్లవారుజామునే బయలుదేరి, మద్దెల వగైరా పక్కవాద్యాలతోపాటు, చక్కగా పాటలుపాడుకుంటూ, ఊరంతా తిరిగి నగరసంకీర్తనం చేస్తారు. పాతానిలియ్యరుచక్కగా అలంకరించుకుని కాళ్ళకు గజ్జలుకట్టుకుని తుడెతలబాయిస్తూ, పిడుపంటం నృత్యాలు చేస్తూ, కీర్తనలుపాడతారు.

ప్రతిఇంటిముందూ చక్కగా ముగ్గులు వేసి పాటమీదగొబ్బిళ్లు పెట్టి వాటచుట్టూ తిరుగుతూ ఆడపిల్లలు పాటలుపాడతారు. తిరిగొచ్చెమ్మనూ, పిల్లగొచ్చెమ్మనూ మధ్యగా పెట్టి చుట్టూ యితర గొచ్చెలను పెడతారు మధ్యనున్న తల్లి గొచ్చెమ్మ యశోద అన్నమాట, తల్లి గొచ్చెమ్మ ప్రక్కనుంచే పిల్లగొచ్చెమ్మ కృష్ణుడు చుట్టూవుంచే గొచ్చెమ్మలు గోపికలు; పసుపు కుంకుమల అలంకారాలతో బంతిపూలు ముడిచిన కొప్పులతోనూ గోపికలంతా వచ్చి, ఉలికి యశోద డొక్కలో పక్కి పచ్చగాపడుకుని మత్తుగా నిద్రపోతున్న గోపాలకృష్ణుణ్ణి మేలుకొలుపులుపాడి నిద్రలేపుతారు. బాలగోపాలుని చుట్టూ నృత్యాలు చేస్తూ మేలుకొలుపులు పాడతారు. పట్టులారగించి మందలవద్దకు పోలుకు వెళ్లటానికి వేళైందని, నిద్రలేవమనిచెప్పి పాటలు పాడతారు. ఇలా మేలుకొన్నవాడై గోపాలకృష్ణుడు పట్టులారగించి, పశువుల మందలను తోలుకుని బయలుదేరేవాడట అనాడు ఆయన పట్టులారగించాడు గనక, ఆయనపేరు చెప్పుకుని యీ ధనుర్మాసం పాడుకునే మనంకూడా, దిద్దోదనం, పులిహోర, చక్రపొంగలి వగైరా, తెల్లవారక ముందే—పిడికే—అరగిలిచొలా పాచేస్తాం.

కాంతరిష్టా
తలనూనె
ప్రశస్తమైన హెయిర్ టాయిలెట్
హెయిర్ టానిక్

జుట్టుకి, జారు పన్నవడుట అకాలంలో నెరయుట మొదలగు వెంట్రుకల యొక్కయు తలచర్మంయొక్కయు జబ్బులన్నిటిని పోగొట్టును

బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి కాన్పూర్
వీరి తయారు.
ఎజెంట్లు:
ఎస్. కోలాయ్ గౌండర్ అండ్ కంపెనీ,
41 బందరువీధి మద్రాసు.

ఆనాడు గోపాలకృష్ణునకు జరిగిన మేలుకొలుపులకు ప్రతిచిహ్నంగా, ప్రతియింటిముందూ గొబ్బిళ్లను పెట్టి (గోపికలను) గొబ్బిపాటలను (లేదా గోపికాగీతికలను) పాడుతూ ఆడపిల్లలు పేడుక చేస్తూవుంటారు. ఆ గోపికలంతా పుణ్యస్త్రీలు. గనక గొబ్బిళ్లను పసుపు కుంకుమలతో అలంకరించుతారు; తలలో బంతిపువ్వులు గుచ్చుకొని ఈ గొబ్బిళ్లు పెట్టుకునే సంప్రదాయం, ఉత్తర హిందూస్థానంలో యెక్కువ వ్యాప్తిలో వున్నట్టు కనుపించదు. ఇది కేవలం దక్షిణాదిలో యెక్కువ వ్యాప్తిలో వుండటానికి, ఒక కారణం కనుపించుతోంది

ఆండాళ్ గోదాదేవి ధనుర్మాసంతుల్లో మిథిలా మరోకర్ని వివాహం చేసుకోనని ప్రతిజ్ఞపూని, శ్రీ విల్లిపుత్తూరులో రంగనాథస్వామివారి ఆలయం ముందు, ఈ ధనుర్మాసం నెలరోజులూ, ప్రభాత సేవచేసి మేలుకొలుపులు పాడి (గొబ్బిపాటలు) నృత్యం చేసినేనూ, ఆనెలరోజూ తక్కిన పురస్త్రీలు కూడా వచ్చి బృందగానం చేసేవారనీ ప్రతీతి. అదిగ ఆ విధంగా స్వామిని ప్రసన్నుణ్ణి చేసుకుని వివాహం చేసుకున్నది గోదాదేవి. రోజూ కొత్త పాటలు చూచ్చుకు రచించి, గానం చేసిందట అవి మొత్తం 83 పాటలు వున్నయ్; వాటికే 'తిరుప్పావై — పాశురము' అని ప్రతీతి ఈమె చరిత్రకు చిహ్నంగా కాశీక్షేత్రాయాత్రలంతా యిలా గొబ్బిళ్ల జలం చేస్తున్నారని అనుకోవలసి వస్తున్నది. ఈమె కథను తీసుకునే కృష్ణదేవరాయలు 'ఆముక్తమాల్యద' అనే మహాకావ్యాన్ని వ్రాశారు.

ఆర్యజాతి ప్రాచీన నాగరకతను అవగతం చేసుకోవటానికి యీ సంక్రాంతి పండుగ చక్కగా ఉపకరించుతుంది

సూర్యుని గమనం, జ్యోతిష శాస్త్రజ్ఞులు మనకు సామాన్య ప్రజానీకం అవగతం కావటానికి వీలుగేలు గనుక వ్యవహారపు పొలిధ్యంకోసం చాంద్రమానాన్ని పేర్కొనటం జరిగినా, సిద్ధాంతరీత్యా సూర్యమానమే కచ్చితమైనది. సూర్యగమనాన్ని అనుసరించే మనకు ఋతువులూ, మాసాలూ అన్నీ యేర్పాటు అవుతాయి. సూర్యుడు మేషాది పన్నెండు రాశులనుంచీ పరిభ్రమించే గమనాన్ని పురస్కరించుకునే సంవత్సరాన్ని పన్నెండు మాసములుగా విభజించారు యీ సూర్యగమనంవల్ల యేర్పడుతున్న తేడాను బట్టి ఆరు ఋతువులూ యేర్పడుతున్నయ్. ఈ ఆరు ఋతువులూ రెండు అయనాలుగా విభజించారు ఉత్తరాయనం, దక్షిణాయనం ఈసంక్రాంతికి సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు; అందుచేతనే దీన్ని మకరసంక్రాంతి అంటున్నారు. ఈసంక్రాంతినుంచీ సూర్యుడు భూమధ్యరేఖకు దక్షిణాన్నుంచి ఉత్తరదిశకు మారుతాడు కేవలం భూమి మార్గాన్నివిచుటూ ఏటవాలుగా గమనం చేయటంలో, సూర్యుడు భూమధ్యరేఖకు ఉత్తరదిశగా మారటం జరుగుతుంది. దీన్నే ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశం అంటారు

ఇక్కడినుంచీ భూమధ్యరేఖకు ఉత్తరంగా ఉన్న ప్రాంతాలవారందరికీ ఋతువులు, వర్షపాతం వగైరా జాతకాలన్నీ తీరి, దినం పెరగటమూ, కాంతి యెక్కువగా లభించుతాయి.

పూర్వం ఆర్యులు ఎక్కడో ఉత్తరధ్రువ ప్రాంతంలో వుండేవారని కొందరు పాశ్చాత్యుల సిద్ధాంతం. ఉత్తరధ్రువందగ్గిర దక్షిణాయనం అరుదుగాకాబట్టి ఒకే రాత్రిగా ఆరు, (సూర్యోదయాస్తమయాలకి పంచాంగకర్తలు చెప్పినట్టు) ఉత్తరాయణం యావత్తూ ఒకే పగలుగానూ వుంటుంది. అందుచేత, అరు మాసములూ పని కాదనూ, దీనిటిబట్టనూ అనుమానించిన ప్రజలు ఉత్తరాయణం ఆరంభమై పగలు కనుపించగానే మహాదానందంతో ఈపండుగ చేసుకునేవారని చెబుతారు.

అయితే, ఆర్యుల ఆదిమ నివాసం ఉత్తరధ్రువమూ లేదా అనేది అనేక వాదప్రతివాదాలు రేపుతున్న తేగానా నిశ్చయం అందుచేత మనం దాని జోలికిపోయి వాదప్రతివాదాలకి దిగటం మంచిదికాదు.

ఎది యేమైనా ధనుర్మాసంలో మొదలై పుష్యమాసం పూర్తయ్యేవరకూ ఉత్తరధ్రువప్రాంతంలో ఆరుమాసాల